DD9 వార్త

తెలుగు దినపత్రిక


శుక్రవారం, నవంబర్ 21, 2025


# ముక్కోటి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- భద్రాద్రికి 'ప్లాస్టిక్ రహిత' శోభ!
- సమన్వయంతో పనిచేయండి
- భద్రాద్రి జిల్లాకు మంచి పేరు తీసుకురండి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- డిసెంబర్ 20 నుంచి అధ్యయనోత్సవాలు
- భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష
- ఉత్తర ద్వార దర్శనం సెక్టార్లలో కట్టుదిట్టం
- బార్‌లు, బెల్టు షాపులు మూసివేత
- ప్రత్యేక ప్రణాళికతో పారిశుధ్య చర్యలు
- ఈ ఏడాది 'ఏరు ఫెస్టివల్' నిర్వహణ




9 లో








# కాంతారావు కన్నేసే పాడు

## భద్రాచలంలో "పాగా"కై "రేగా"

2 లో

- రహదారుల పోరు వెనక పొలిటికల్ ఎజెండా
- ప్రణాళిక బద్ధంగా అడుగులు
- ఉప ఎన్నికకు ముందే వ్యూహాత్మక ఎత్తుగడలు
- భద్రాద్రి బరిలో దిగేందుకు ముందస్తు కార్యాచరణ
- ఎమ్మెల్యే రేసులో నేనే ఉన్నాననే సంకేతాలు
- పాపం బోదే బోయిన బుచ్చయ్య
- మానే రామకృష్ణ ఆశలు అడియాసేనా
- నమ్ముకున్నోళ్లంతా నట్టేట ముగినట్టేనా
- పార్టీ నే అంటిపెట్టుకొని ఉంటే పక్కోడికి పట్టామా..?
- ఉప ఎన్నిక మాట దేవుడెరుగు
- కారు పార్టీలో కయ్యాలు షురూ

కారు పార్టీ... కల్లోలానికి కేరాఫ్ అడ్రస్ గా మారిపోతుంది.. ఎప్పుడు చూసినా ఎక్కడో ఒక దగ్గర గులాబీ గూటిలో వివాదాస్పద అంశాలు పా గా వేస్తున్నాయి. ఒకటి పోతే ఒకటి అన్నట్లుగా పార్టీలో వ్యతిరేక పవనాలకు ఊతమిచ్చే పరిస్థితులు తలెత్తుతున్నాయి.. తాజాగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓటమితో పరువు పోగొట్టుకొని నైరాశ్యంలో ఉన్న పార్టీలో ఫిరాయింపుల విషయానికి సంబంధించి జరిగే ఉప ఎన్నికల్లో సైతం ప్రతికూల పరిణామాలకు దోహదపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉప ఎన్నికలపై గంపెడాశలు పెట్టుకున్న బిఆర్ఎస్ లోని ఆశావాహులు సీటు కోసం ఫీట్లు చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఆధిపత్య పోరుకు ఆద్యం పోసే దిశగా వివాదాలు చోటుచేసుకొనే లా కనిపిస్తున్నాయి.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం లో ప్రస్తుతం అలాంటి విపత్కరమైన పరిస్థితి చర్చలకు దారితీస్తుంది.

-డిడి 9 వార్త, పొలిటికల్ బ్యూరో




## భద్రాచలంలో కల్తీ నెయ్యి దందా గుట్టు రట్టు!

- 65 కిలోల నకిలీ నెయ్యి, నలుగురు వ్యక్తులు అరెస్ట్
- పోలీసుల మెరుపు దాడిలో శ్రీరామ లాడ్జిలో పట్టుబడిన అంతరాష్ట్ర ముఠా

10 లో

## వివాహిత మహిళపై లైంగిక దాడికి యత్నం

- స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధిత మహిళ
- పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు

10 లో

# సైక్లిం(కిం)గ్ సేవియర్..

- సాహసమే తన ఊపిరి
- ప్రాణాలకు తెగిస్తాడు
- అగ్నికి అడ్డుగా వెళ్తాడు
- ఆపదలో ఆదుకుంటాడు
- సైక్లింగ్ లో అరుదైన గుర్తింపు
- రికార్డులు ఆయనకు షరా మామూలే
- నిత్య సాధకుడిగా జిల్లాలో గుర్తింపు
- నలభై ఏళ్ల వయసులోను అదే జోరు
- బీఆర్ఎం-ఎల్ఆర్ఎం రైడ్స్ అన్నీ క్లీన్ స్వీప్
- కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అలుపెరగని యాత్ర అతి గౌరవ రికార్డ్


11 లో





మంటలు ఎగసినా... మరణం దగ్గరైనా... పరుగెత్తేది మొదట ఫైర్ ఆఫీసర్‌నే నిత్యం ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఇంటికి చిరునవ్వును అందిస్తాడు అంతేకాదు సైక్లింగ్ ద్వారా రాష్ట్రంలో గుర్తింపు పొందడమే కాకుండా అంతర్జాతీయ స్థాయికి అతని సైక్లింగ్ లో సత్తా చాటాడు ఏజ్ జస్ట్ నంబర్ అని సాటి చెపుతూ ఫిట్నెస్ కి నిర్వచనం గా మారాడు సైక్లింగే అతడి ఊపిరిగా ...40 ఏళ్ల వయసులో... 4 వేల కిలోమీటర్లు తిరిగారు ...నిత్యం సైక్లింగ్ చేయడమే ఆయన దినచర్యగా గా మారింది బిఆర్ఎం, ఎల్ఆర్ఎం లలో అర్హత ఆరోగ్య సమాజం అతడి లక్ష్యం ప్రతి ఒక్కరూ శారీరక శ్రమ చేయాలనేదే ఆయన ఆశయం

- డిడి 9 వార్త, ములుగు బ్యూరో




# కాంతారావు కన్నేసే సాడు

## భద్రాచలంలో "పాగా"కై "రేగా "

- రహదారుల పోరు వెనక పొలిటికల్ ఎజెండా
- ప్రణాళిక బద్ధంగా అడుగులు
- ఉప ఎన్నికకు ముందే వ్యూహాత్మక ఎత్తుగడలు
- భద్రాద్రి బరిలో దిగేందుకు ముందస్తు కార్యాచరణ
- ఎమ్మెల్యే రేసులో నేనే ఉన్నాననే సంకేతాలు
- పాపం బోదే బోయిన బుచ్చయ్య
- మానే రామకృష్ణ ఆశలు అడియాసేనా
- నమ్ముకున్నోళ్లంతా నట్టేట ముగినట్టేనా
- పార్టీ నే అంటిపెట్టుకొని ఉంటే పక్కోడికి పట్టామా..?
- ఉప ఎన్నిక మాట దేవుడెరుగు
- కారు పార్టీలో కయ్యాలు షురూ

**డి డి 9 వార్త పొలిటికల్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం కీలకదశకు చేరుకుంటున్న నేపథ్యంలో ఉప ఎన్నికలు అనివార్యం కానున్నాయి. ఈ క్రమంలో ఎక్కడైతే ఉప ఎన్నికలు జరుగుతాయో అక్కడ పోటీ చేసేందుకు ఆశావాహులు ఇప్పటికే ఎదురుచూస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి అధికార పార్టీలోకి దూకిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో రాజకీయ ఎత్తుగడలు మొదలయ్యాయి. టిక్కెట్ కోసం పోటీలు పెరిగాయి. ఫిరాయింపు స్థానాల్లో కొత్తవారికి అవకాశాలు వచ్చే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పలువురు టికెట్ల కోసం పావులు కదుపుతూ వస్తున్నారు. అనివార్యంగా గెలవాల్సిన ఆయా స్థానాల్లో అభ్యర్థులు ఎంపిక విషయంలో బిఆర్ఎస్ ఖచ్చితంగా ఆచితూచి ఎంపిక ప్రక్రియ చేపట్టాల్సిన అవసరం ఉంది. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీ ఓటమికి అభ్యర్థి ఎంపిక కూడా ఒక కారణమని ప్రచారం జరిగింది కేవలం సానుభూతిని మాత్రమే నమ్ముకుని అభ్యర్థి నిలబెట్టడంతో అక్కడ ఆ పార్టీ ఓడిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేల స్థానాల్లో జరిగే ఉప ఎన్నికల కు సంబంధించి అభ్యర్థుల ఎంపిక వ్యవహారం కేటీఆర్ కు మరో తలనొప్పి తెచ్చిపెట్టే అవకాశాలు తీవ్రంగానే ఉన్నాయి. ఇప్పటికీ జూబ్లీహిల్స్ లో ఓటమి కేటీఆర్ వైఫల్యాన్ని ప్రస్ఫుటం చేసిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఉప ఎన్నికలు జరిగే స్థానాల్లో నూటికి నూరు శాతం గెలవాల్సిన ఆవశ్యకత ఉన్న పరిస్థితుల్లో అభ్యర్థులు ఎంపిక కీలకం కానుంది.

### భద్రాద్రిలో ముందస్తు "కారు " కూతలు

పార్టీ ఫిరాయింపుల వ్యవహారం కీలక ఘట్టానికి చేరుకున్న నేపథ్యంలో జరగబోయే ఉప ఎన్నికలకు సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పొలిటికల్ స్టంట్ కు తమిచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తరపు నుండి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ గూటికి చేరడంతో భద్రాచలం నియోజకవర్గం లో సైతం ఉప ఎన్నిక జరగనుంది ఈ క్రమంలో ఇక్కడి నుండి ఎవరు పోటీ చేస్తారు అనే అంశంపై పెద్దగా ఆసక్తి లేకుండానే అభ్యర్థి పేరు ఎప్పటి నుండో వినిపిస్తూనే వస్తుంది తాజాగా ఆ అభ్యర్థి వేస్తున్న అడుగులు పొలిటికల్ ఎజెండా మేరకే అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నియోజకవర్గంలో ఇప్పటికే ఎప్పటినుండో పార్టీని అంటిపెట్టుకొని పని చేస్తున్న నేతలు ఎమ్మెల్యే రేసుకు అర్హులు ఉన్నప్పటికీ పక్క నియోజకవర్గము నుండి అభ్యర్థిని ఎంపిక చేస్తున్నారని ప్రచారం నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారుతుంది.. ఎన్నో పార్టీ కార్యాచరణలో పాల్గొంటూ ప్రజలకు దగ్గరగా ఉంటూ వస్తున్న ఒకరిద్దరు ఆశావాహులు ఈసారి ఎలాగైనా బరిలో ఉండాలని తలంపుతో ఉన్న నేపథ్యంలోని వేరే నియోజకవర్గానికి చెందిన ఓడిపోయిన ఎమ్మెల్యే వచ్చి భద్రాచలం అసెంబ్లీ నుండి పోటీ చేస్తున్నారనే ప్రచారం కారు పార్టీలో మరో కల్లోలానికి దారితీస్తోంది. బి ఆర్ ఎస్ పార్టీ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పినపాక నియోజకవర్గం లో ఓడిపోయిన రేగా కాంతారావు ఉప ఎన్నికలు జరిగితే భద్రాచలం నుండి పోటీ చేస్తారంటూ ఆయన అభిమానులు ఎప్పటినుండో ప్రచారం చేస్తూ వస్తున్నారు . అయితే తాజాగా నెలకొన్న కొన్ని పరిణామాలు రేగా కాంతారావు వేస్తున్న అడుగులు ఆ ప్రచారం నిజమేనన్న అభిప్రాయానికి ఊతమిస్తున్నాయి ఇసుక లారీల కారణంగా విధ్వంసం అవుతున్న రహదారుల సమస్యపై గత కొంతకాలంగా రేగా కాంతారావు ఉద్యమ బాట పట్టారు. అందులో భాగంగానే రహదారుల అద్వాన పరిస్థితికి కారణమైన ఇసుక లారీలపై నియంత్రణ విధించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వస్తున్నారు ఓ రకమైన ఒత్తిడిని ఈ అంశంపై రేగా క్రమం తప్పకుండా ఓ కార్యచరణ రూపొందించుకొని అందుకు అనుగుణంగా పనిచేస్తున్నారు . అందులో భాగంగానే లారీల నిలుపుదల కార్యక్రమాన్ని ప్రకటించిన రేగా ఆ కార్యక్రమంలో తాను భద్రాచలం నియోజకవర్గం నుండి పాల్గొంటానని సోషల్ మీడియా కేంద్రంగా చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ గా మారుతుంది. కాంతారావు పోస్టుకు సమాధానంగా పలువురు కామెంట్లు చేస్తున్నారు పి నపాకలో ఓడి భద్రాచలం నుండి తిరిగి పోటీ చేసేందుకు రేగ భద్రాచలం కేంద్రంగా చేసుకొని రహదారుల సమస్యపై పోరాటం చేస్తున్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు. లారీలు నిలుపుదల చేసే కార్యక్రమంలో భాగంగా రేగా భద్రాచలం ఎంచుకోవడం ఒక రాజకీయ ఎజెండా గానే భావిస్తున్నారు.. ఇసుక లారీలు రహదారుల విధ్వంసం సమస్య అత్యధిక శాతం భద్రాచలం నియోజకవర్గం లోని దుమ్ముగూడెం చెర్ల వెంకటాపురం వాజేడు ప్రాంతాల్లోని ఉన్న నేపథ్యంలో కాంతారావు భద్రాచలం కేంద్రంగా తన కార్యచరణకు శ్రీకారం చూడటంపై రాజకీయంగా చర్చలకు ఆస్కారం ఏర్పడింది. అయితే అభ్యర్థుల ఎంపిక విషయంలో అధిష్టాన నిర్ణయం ఎలా ఉందో గాని ఇక్కడ మాత్రం రేగా కాంతారావు పోటీ చేస్తున్నారని విషయం బహిరంగ చర్చకు దారి తీసిన మాట వాస్తవం.



### నిరీక్షణ.. నిరసన.. నిస్తేజం

ఉప ఎన్నికనివార్యమైతే భద్రాచలం నుండి రేగా కాంతారావు పోటీలో ఉంటారని విషయం వెలుగులోకి వస్తుండడంతో ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు పార్టీని అంటిపెట్టుకొని ఉన్న నేతల్లో అసంతృప్తి నెలకొంది. దశాబ్దాల కాలంగా రాజకీయాల్లో ఉంటూ ఎప్పటికైనా ఎమ్మెల్యే కావాలని ఆశతో అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉన్న నేతల పరిస్థితి ప్రస్తుతం అఘుమ్య గోచరంగా మారిందని చెప్పవచ్చు. భద్రాచలం నియోజకవర్గం ఇప్పటికే ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తూ భంగపడుతూ వస్తున్న బోదె బోయిన బుచ్చయ్య మానే రామకృష్ణ లాంటి నేతలు తన భవిష్యత్తుపై ఆశల వదులుకోవాల్సిన పరిస్థితులు వచ్చినట్లుగానే కనిపిస్తుంది. పక్క నియోజకవర్గంలో ఓటమి పాలైన మాజీ తమ నియోజకవర్గంలోకి వచ్చి తమకు పోటీగా నిలవబోతున్నారనే ప్రచారంతో ఈ నేతలు తీవ్ర సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కష్టమైన నష్టమైన టిక్కెట్ ఇచ్చిన ఇవ్వకున్నా పార్టీని నమ్ముకుని పార్టీ కోసం పనిచేస్తూ వస్తున్న తమను కాదని వలసనేతలకు టిక్కెట్ ఇస్తే పార్టీకి ఖచ్చితంగా నష్టమే జరుగుతుందంటూ వారు కుండ బద్దలు కొట్టినట్టు చెబుతున్నారు. తమ ప్రాంత నేతలు ఎమ్మెల్యేగా అయితే చూద్దామనుకునే వారి మండలాల ప్రజల్లో సైతం వలసనేత భద్రాద్రి నుంచి పోటీ చేస్తున్నారని ప్రచారాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు ఒకవేళ పినపాక లో ఓడిన రేగ కాంతారావు కి భద్రాచలం టిక్కెట్ ఇచ్చినట్లయితే మరో జూబ్లీహిల్స్ చూసే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# అంగట్లో కొంటే అనారోగ్యం పాలే అధికారుల నిఘా కరువు

**బజార్ హత్నూర్, నవంబర్ 20(DD-9వార్త):-**





ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ప్రతీ గురువారం వారసంత (అంగడి )జరుగుతుంది. ఇక్కడ వారం వారం ఇంటికి కూరగాయలు, ఇతర పప్పు దినుసులు, బట్టలు ఇంకా నిత్యావసర వస్తువులు కొనుక్కొని పోవుటకు వివిధ గ్రామాలప్రజలువచ్చికొంటున్నారు. అయితే వారసంత లో ఇవన్నిటితో పాటుగా బజ్జీలు, పాపిడి, పకోడీ, కార భోంది, మిఠాయి లాంటి వస్తువులు అమ్ముతారు. ఇక్కడే నూనెలో వేయించి అమ్ముతున్నారు. ఈ ఇరుకైన సంతలో ఇరువైపులా 4 గు నుంచి 5దుకాణంలు వెలిశాయి. ఈ దుకాణంలు సంతకు వచ్చిన జనాలకు ఎటువంటి నూనెలు వాడుతున్నారో, పిండివంటలు,తదితర వాటి గురించి అడిగే నాథులు లేరు. ఇలా బజార్లో ఆహార పదార్థం లకు దుమ్ము దూళి చేరి పౌరుల అనారోగ్యంచెడిపోతుంది. వ్యాపారులు లాభాలు గడించటమే పర మావదిగా వ్యవహారం ఉంది. ఇక్కడ వాడే నూనెలు మంచివో కావో అని కనీసం సంబందించిన అధికారులు ఒకసారి కూడా తనిఖీలు చేసినట్లు లేదు. ఇంకా కొందరు ఎక్కడో తయారు చేసిన తినుబండారాలు పాలితిన్ సంచులలో తీసుకొని వచ్చి పొట్లాలు కట్టి లేదా ప్యాక్ చేసి ఉంచిన కవర్లతో విచ్చల విడి గా అమ్ముతున్నారు.ఇటువంటి వారు ప్రజారోగ్యానికి భంగం కల్గించేవారు అవుతున్నారు. ఇలాంటి వాటిపై ప్రభుత్వం ఒక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి జనులకు హానీ కలుగకుండా తక్షణమేచర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది.





# గందరగోళంగా సైడుకాల్వ పనులు..!!

- **జాతర పనుల్లో ఎంతనిర్లక్షమా?**
- **సంబంధిత శాఖ అధికారులు ఏం చేస్తున్నారు?**
- **లక్షల్లో పనులు నాణ్యతలేక నిధులుదుర్వినియెగమేనా?,,**

**ఏటూరునాగారం క్రైం బ్యూరో నవంబర్ 20 (డి డి9 వార్త)**

మేడారంలో చేపట్టిన జాతర పనులు మంచినాణ్యతగా చేస్తున్నారు, ఈ సైడుకాల్వపనులేంది గందరగోళంగా చేస్తున్నారనె ఆరోపనలు వస్తున్నాయి. వర్షంనీరంతా ఇండ్లలో నిల్వలేకుండా బయటకు పంపుటకు సైడుకాల్వలను ప్రభుత్వం సంబందిత శాఖద్వార పనులు చేపట్టారు, కాని పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పనులను గుమస్తాపై వదిలేసెను, అతను ఇష్టారాజ్యంగా చేస్తుండెను, పనులను కాంట్రాక్టర్ చూసికూడ చూడనట్లు వదిలేస్తున్నారనె విమర్సలు గ్రామస్తులు అంటున్నారు, లక్షలాది రూపాయల నిధులను వెచ్చించి ప్రభుత్వం రెడ్డిగూడెంలో పనులను చేపట్టమని ఆదేశించింది, కాని ఆపనులను కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా చేస్తుంటె కనీసం క్వాలిటి కంట్రోల్ అధికారులు తనిఖీచేయక పోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు, సంబందితశాఖ అధికారులు కూడ కాంట్రాక్టర్ తొ చేతులు కలిపి మామూళ్ల మత్తులో పనులను పట్టించుకోవడం లేదంటున్నారు. మేడారం పక్కనే గద్దెలకు కూతవేటులోనె ఈ సైడుకాలువ పనులు జరుగుతున్నాయి నాలుగు మూలల్లో సైడుకాలువలు చేపట్టారు, పనులుబాగా లేక పోతె జాతర ముగిసిన మూన్నాళ్లకె వర్షాకాలానికే పోయెవిధంగా చేస్తున్నారని స్తానికులు ఆరోపిస్తున్నారు, పనులు నాణ్యతగా చేస్తెనె బిల్లులు వస్తాయని ప్రభుత్వం ఆదేశించింది, మరొకవైపున మంత్రికూడ అదేవిషయాన్ని హెచ్చరించిన విధంగా తెలిపారు. అయినప్పటికి అదేదోరణి అవలంబిస్తె బాధలు తప్పకుండా ఉంటాయి, ఈపనులు సక్రమంగా లేక వర్షం నీల్లన్ని ఇండ్లలోకి వచ్చి ఇబ్బందులు పడితె బిల్లులు ఆగిపోతాయి, కాంట్రాక్టర్ పనులను మళ్లీచేయ వలసివస్తుందనెది బహిరంగంగా తెలసినవిషయమె,

# కగార్ ఎన్ కౌంటర్ లపై న్యాయ విచారణ జరపాలి

- **సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించాలి**
- **మావోయిస్టులు కూడా పంథా మార్చుకోవాలి**
- **సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**
- **ములుగు జిల్లాలోకి ప్రవేశించిన సిపిఐ బస్సు జాత**



**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :**

కగార్ ఆపరేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న మావోయిస్టుల ఎన్ కౌంటర్ లన్నింటిపైనా న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం ములుగు జిల్లాలోకి ప్రవేశించిన సిపిఐ బస్సు జాత ప్రవేశించిన సందర్భంగా జరిగిన సభ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అధ్యక్షతన జరిగిన సభలు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ తో కలిసి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. కగార్ ఎన్ కౌంటర్ లపై అనేక అనుమానాలు ఉన్నాయని, మావోయిస్టుల ఎన్ కౌంటర్ లను స్వయంగా సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. మావోయిస్టులను కోర్టుకు సరెండర్ చేయకుండా టెర్రరిస్టుల మాదిరిగా కేంద్ర ప్రభుత్వం బావించడం సరికాదని అన్నారు. అలాగే మావోయిస్టులు కూడా పునరాలోచన చేయాలని, తమ పంథాను మార్చుకోవాలని కోరారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధ్యం కాదని ఇప్పటికే కొందరు బయటికి వచ్చారని, మిగిలిన వారు కూడా తమ పంథాను మార్చుకొని కమ్యూనిస్టులతో కలిసి రావాలని కోరారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం నర హంతక పాలన సాగిస్తున్నదని, కేవలం కార్పొరేట్, పెట్టుబడిదారీ శక్తుల కోసమే పని చేస్తున్నదని అన్నారు. ఇటీవల ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసీకి చెందిన రూ. 33వేల కోట్లను ఆదానీ గ్రూపులో పెట్టుబడి పెట్టడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ప్రజలు సంక్షేమాన్ని విస్మరించి పాలన చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడేందుకు వామపక్ష ప్రజాతంత్ర శక్తులు బల పడాలని అన్నారు. అందుకోసం కమ్యూనిస్టులతో మావోయిస్టులు కూడా కలిసి రావాలని కోరారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు అఖిలపక్ష పార్టీలను ముఖ్యమంత్రి డిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇందుకు బాధ్యత వహించాలని, కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ వచ్చేడిసెంబర్ 26 నాటికి సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ బస్సు జాతాలను నిర్వహిస్తున్నదని చెప్పారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే వందేళ్ల సభకు వేలాదిగా తరలి రావాలని ప్రజలను కోరారు. గడిచిన వందేళ్ల కాలంలో సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించిందని, దున్నువాడికి భూమి కావాలని, కార్మిక, రైతాంగ, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిందని చెప్పారు. మారిన కాలంలో బూర్జువా పార్టీలు నోట్లతో ఓట్లు కొనుగోలు చేస్తూగద్దెనెక్కుతున్నాయని,ఓట్లు,సీట్లతోసంబంధం లేకుండా సీపీఐ చట్ట సభలలో,బయటా తన గొంతు వినిపిస్తూ పేదల పక్షాన నిలిచిందని అన్నారు.రానున్న రోజులలో ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకమై ఈ బూర్జువా అపార్టీలకు వ్యతిరేకంగా నిలబడాలని, అందుకు ప్రజలంతా కమ్యూనిస్టులతో కలిసి నడువాలన. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా, సిపిఐ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు వెంకటాపూర్ గోవింద రావుపేట్ తాడువాయి మండలాల కార్యదర్శులు బండి నరసయ్య, వాడి సారయ్య, బండారి శ్రీనివాస్,నాయకులు బోడ రమేష్, గుంజ శ్రీనివాస్, మంకిడి కృష్ణ, నటరాజ్, తోట సంపత్, మహేందర్, తిరుపతి, సామల రామా, పోరెడ్డి ప్రమీల, లింగమూర్తి, కుమ్మరి సాగర్, రాజకుమార్, రాంజీ, రాజకుమారి, కమలక్క, లక్ష్మి, రాధా 500 మంది కార్మికులు పాల్గొన్నారు.

# జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో జడ్పీఎస్ ఎస్ కమలాపురం విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫార్మ్మల పంపిణీ

**మంగపేట, నవంబర్ డీడీ 9వార్త**

జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో కమలాపురం జడ్పీ ఎస్ఎస్ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫార్మ్మల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కీడ్జెన్ పాఠశాల కొండాపూర్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని జ్వాలా ట్రస్ట్ నిర్వహించింది. ఈ సందర్భంగా జ్వాలా ట్రస్ట్ సలహాదారు కలకొట్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను సాధించాలని సూచించారు. ఎస్ఎస్ సి పరీక్షల్లో పాఠశాల టాపర్‌కు ₹10,116 నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. జ్వాలా ట్రస్ట్ అధ్యక్షుడు కోడెల నరేష్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని, పెద్దయ్యాక సేవా భావం పెంచుకోవాలని విద్యార్థులను ఆకట్టుకున్నారు. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా సమాన ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని, విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించి, అందుకే స్పోర్ట్స్ యూనిఫార్మ్మలు అందజేస్తున్నట్టు చెప్పారు. పాఠశాల హెచ్.ఎమ్ గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జ్వాలా ట్రస్ట్ మరియు కిడ్‌జెన్ పాఠశాల కొండాపూర్ వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్, సలహాదారు కలకొట్ల నరేష్ రెడ్డి, మీడియా ఇన్‌చార్జ్ సమ్మరావ్, ఉపాధ్యాయులు ప్రసాద్, నాగలక్ష్మి, నాగమ్మ, నరేష్, రమేష్, రాజేశ్వర్ రావుతో పాటు అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# వి హెచ్ ఆర్,ఫౌండేషన్ ద్వారా ఆటో డ్రైవర్ల కుటుంబాలకు చేయూత

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 20:**

ఈరోజు స్థానిక రామగుండం కార్పొరేషన్ పరిధిలోని సీతా నగర్ లో నివాసం ఉంటున్న అస్లాం తన ఇంటి ముందున్న ఆటో ప్రమాదవశాత్తు అగ్ని తో దగ్ధం చేయడంతో జీవనోపాధిని కోల్పోయిన అస్లాం వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాలహరీష్ రెడ్డి 10000 ఆటో డ్రైవర్ అస్లాం వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ.రామగుండం నియోజకవర్గం పరిధిలోని ఆటో డ్రైవర్లకు ఆపదలు వస్తే కడుపులో పెట్టి కాపాడు కుంటా అంటున్నారు అంటున్నారు రెండు రోజుల క్రితం కోల్పోయిన అస్లాం బాధతో విలపిస్తూ ఇంటి వద్ద ఉండగా అతని స్నేహితుడు వాళ్ళ హరీష్ రెడ్డికి తెలియపరచగా



హరీష్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వారి బాగోగులు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవడం కోసం నెలకు 12,000 ఇచ్చి వారికి తోచిన విధంగా ఆదుకుంటామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినప్పటికీ కూడా ఆ హామీని ఎంతవరకు నెరవేర్చకపోవడంతో చాలామంది ఆటో గిరాకీ లేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించలేని పరిస్థితి ఏర్పడుతుందని ఈ నేపథ్యంలో అస్లాం తన జీవనోపాధిగా ఉన్న ఆటో దగ్ధం కావడంతో నిస్సహాయ స్థితిలో ఉన్నారని అలాగే ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసినప్పుడు ఈ కార్పొరేషన్ పరిధిలో ఉండే ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఆపదలు వచ్చినా హాని జరిగినా అకాల మరణం పొందిన హరీష్ రెడ్డి ఫౌండేషన్ నుండి 10000 ఆర్థిక సాయం చేస్తానని ఆనాడు మాట ఇవ్వడం జరిగింది.ఇప్పటివరకు దాదాపు పది మంది వరకు ఈ ఫౌండేషన్ తోచిన ఆర్థిక సాయం ఆదుకుంటున్నారని దీన్ని ఆటో డ్రైవర్ అందరు కూడా సహృదయంతో స్వీకరించినందుకు వారి కృతజ్ఞతలు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎండి జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, మెరుగు చంద్రమౌళి, కృష్ణస్వామి, బూరుగు వంశీకృష్ణ, నడిపెల్లి సాయి, బోట్ల పోషం, ఆటో యూనియన్ నాయకులు కదారి శ్రీహరి, అనూ భయ్, ఎలకపల్లి అంజయ్య, మధు, బండి రాజు, మైనార్టీ నాయకులు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



# పస్రాలో విస్తృతంగా పోలీసుల తనిఖీలు

**ములుగు క్రైమ్ బ్యూరో, డి డి 9 వార్త**

పై అధికారుల ఆదేశాల మేరకు సెకండ్ ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో పస్రా గ్రామంలో పోలీసు బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. గంజాయి రవాణా, నిల్వ, వినియోగం వంటి అనుమానాస్పద కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్నిఫర్ డాగ్‌తో కలిసి పోలీసులు భారీ స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. వాహనాలు, ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు, కిరాణా షాపులు, అనుమానాస్పద ప్రదేశాలు అన్నింటినీ పోలీసులు పరిశీలించి, గ్రామంలో నిషేధిత పదార్థాల రాకపోకలను కట్టడి చేయాలని లక్ష్యంగా చర్యలు కొనసాగిస్తున్నారు. పౌరుల భద్రత కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

# బాలల హక్కులను కాపాడాలి

- ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు యాకుబ్ రెడ్డి

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

మహిళలు, పిల్లలు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు, బేటి బచావో - బేటి పడావో, మరియు చైల్డ్ మ్యారేజ్ నిర్మూలన ప్రచారం భాగంగా ఈ రోజు జడ్పీహెచ్ఎస్ మల్లంపల్లి లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు.

కార్యక్రమం ప్రారంభంలో బాలల హక్కులు, బాల్యవివాహాల వల్ల కలిగే



నష్టాలు, చైల్డ్ మేరిజ్ నిరోధక చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి డిబేట్ చర్చ వేదిక ఏర్పాటు చేయబడింది. ఈ వేదికలో విద్యార్థులు తమ సందేహాలు అడిగి, బాల్యవివాహాలు సమాజంపై చూపే ప్రభావాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, బాలికల విద్య యొక్క ప్రాముఖ్యం, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ పాత్ర వంటి అంశాలపై చర్చించారు. అన్ని సందేహాలకు నిపుణులు సమాధానాలు ఇచ్చి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా హబ్ నుండి స్రవంతి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి జ్యోతి, సఖి కేంద్రం నుండి మౌనిక పాల్గొన్నారు.



# జర్మనీ టు రామప్ప

- అబ్బురపరిచే శిల్ప సంపద
- ఆనందం వ్యక్తం చేసిన విదేశీయులు

**డిడి 9వార్త, వెంకటాపూర్ :**

ప్రపంచ ప్రఖ్యాతి చెంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని విదేశీయులు సందర్శిస్తున్నారు.జర్మనీ యూకే దేశాల నుండి టూరిస్టులు వచ్చి గ్రామ దేవాలయం శిల్ప సంపదను తిలకించారు. రామప్ప రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నాణ్యమైనా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

**భూపాలపల్లి నవంబర్ 20 ( డిడి 9 వార్త )**

కొనుగోలు కేంద్రాల్లో నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు అశోక్ కుమార్ సూచించారు. గురువారం నాడు ఆయన మొగుళ్లపల్లి, అందుకు తండాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి ప్రొక్యూర్ సెంటర్ ( పీపీసీ ) బాధ్యులు తప్పనిసరిగా నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని, రైతులు తెచ్చే వరికుప్పల తేమశాతాన్ని ప్రతిరోజూ ఖచ్చితంగా పరిశీలించాలని ఆదేశించారు. 17% తేమ శాతం వచ్చిన ప్రతి రైతుకు వెంటనే గన్నీబస్తాలు కేటాయించి, ఎలాంటి ఆలస్యం లేకుండా తూకం వేసి కొనుగోలు ప్రక్రియను పూర్తి



చేయాలని, ఏ విధమైన జాప్యం, నిర్లక్ష్యం సహించబోమని ఆయన హెచ్చరించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి, అందులో క్రింది వివరాలను రోజువారీగా స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. రోజు కేంద్రానికి వచ్చిన రైతుల సంఖ్య, సేకరించిన అంచనా ధాన్యం పరిమాణం, 17% తేమ శాతం వచ్చిన రైతుల సంఖ్య, ఇప్పటివరకు కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం వివరాలు, రైస్ మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు, రోజువారీ తేమశాతం నమోదు రిజిస్టర్ క్రమ పద్ధతిగా నిర్వహించాలని సూచించారు. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మార్గదర్శకాల ప్రకారం సూచించిన ప్రొఫార్మాలకు అనుగుణంగా రైతుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. రైతులకు జారీ చేసిన సీరియల్ నంబర్ల ప్రకారం ధాన్యం కొనుగోలు జరగాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని ఆయన సూచించారు. తదుపరి కోత జరుగుతున్న పొలాలలో హార్వెస్టింగ్ జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. కోత సమయంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, యంత్రాల వినియోగంపై సమీక్ష నిర్వహించారు. మండల, జిల్లా స్థాయి సమావేశాల్లో జారీ చేసిన మార్గదర్శకాలు, సూచనలను హార్వెస్టర్ యజమానులు, ఆపరేటర్లు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తహసీల్దార్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, అలాగే డిసిఓ సిబ్బంది ప్రతిరోజూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి వాటి నిర్వహణను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా లోపాలు గమనించిన వెంటనే వాటిని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి శ కిరణ్ కుమార్, డిఎం రాములు, చిట్యాల, మొగుళ్లపల్లి తహసీల్దార్లు ఇమామ్ బాషా, సునీత, సివిల్ సప్లైస్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం పోషకాహారం అందించాలి

- అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

**మహాదేవపురం నవంబర్ 20( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం ని గురువారం నాడు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో పిల్లలకు పోషకాహారం అందిస్తున్న తీరు అడిగి తెలుసుకున్నారు, కోడి గుడ్ల నాణ్యత పరిశీలించారు. వసతి గృహ ఆవరణను కలియ తిరిగి పరిశుభ్రతను పరిశీలించారు. వసతి గృహ వార్డెన్ తో మాట్లాడుతూ పిల్లలకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, నాణ్యమైన కోడిగుడ్లను మాత్రమే పిల్లలకు ఉడకబెట్టి అందించాలని, వసతి గృహ ఆవరణ కూడా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించినారు. ఆమె వెంట మహదేవపూర్ ఎంపీడీవో ఏ. రవీంద్రనాథ్ ఉన్నారు.



# యువత మహిళలు స్వయం ఉపాధి వెతుక్కోవాలి

- **ములుగు జిల్లా పరిశ్రమల అధికారి సిద్ధార్థ రెడ్డి**



**డిడి9వార్త, ములుగు బ్యూరో :**
గ్రామీణ యువత , మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి వ్యాపారాల ఏర్పాటుకు కృషి చేయాలని ములుగు జిల్లా ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో ఉండే స్థానిక యువత మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి వ్యాపారాల ఏర్పాటుకు ముందుకు రావాలని,

పి ఎం ఈ జి పి పథకాలపై అవగాహన ఉండాలని ములుగు జిల్లా ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి అన్నారు.

గురువారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ కార్యాలయంలో ఇ డి సి మేనేజర్ విక్రమ్ చాతరాజు మరియు అసిస్టెంట్ మేనేజర్ భుక్య శ్రీకాంత్ అద్వర్యంలో పి ఎం ఈ జి పి పై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే స్థానిక యువత మహిళ సంఘాల సభ్యులు స్వయం ఉపాధి వ్యాపారాలు ప్రారంభించడానికి ఆసక్తి చూపించాలని అన్నారు .

పిఎంఈజిపి అర్హతలు, రుణ పరిమితులు, సబ్సిడీ ప్రయోజనాలు, ఆన్లైన్ అప్లికేషన్ ప్రక్రియ గురించి , తయారీ మరియు సేవ రంగాలలో వ్యాపారాలను స్థాపించుకునేందుకు ఈ పథకం ఏ విధంగా సహాయపడుతుందో అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులకు వివరించడం జరిగిందని పేర్కొన్నారు.

అనంతరం ఇ డి సి మేనేజర్ విక్రమ్ చాతరాజు మరియు అసిస్టెంట్ మేనేజర్ భుక్య శ్రీకాంత్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులతో మాట్లాడుతూ వ్యాపారాలు ప్రారంభించడానికి అవసరమైన పత్రాలు, డీ పీ ఆర్ టీ/ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, కేవీఐ సి డీఐసి మరియు బ్యాంకుల పాత్ర గురించి తెలియజేశారు.

అవగాహన కార్యక్రమానికి విచ్చేసిన సభ్యులు వారికి ఉన్న సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో రిసోర్స్ పార్సన్ అశోక్, ఎల్డీఎం జయప్రకాష్, ఈడీఎస్సి కార్పొరేషన్ తుల రవి, డి పి ఎం శ్రీనివాస్,ఎ పి ఎం శ్రీనివాస్, డీఐసి జూనియర్ అసిస్టెంట్ రామేందర్ గారు మరియు సిసిలు లబ్దిదారులు పాల్గున్నారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం



- **హాజరైన గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానుత్ రవిచంద్ర**

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

అధ్యక్షులు జిల్లా గ్రంధాలయ సంస్థ ములుగు గారిచే వారోత్సవం లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థి విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేసి అభినందనలు తెలపడం జరిగింది. మరియు కవి సమ్మేళనం లో పాల్గొన్న కవులు/ గేయకారుల ను కూడా సన్మానించి ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ ఎస్ నిఖిల్, గ్రంథ పాలకులు బి సమ్మక్క, రాకేష్ మరియు గ్రంథ పాఠకులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు...!

- **రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టం ముందు తప్పించుకోలేరు**
- **మంథని ప్రజలకు ఎస్ఐ రమేష్ హెచ్చరిక**

**పెద్దపెల్లి, నవంబర్ 20(డిడి9 వార్త):**
సోషల్ మీడియాను నిర్లక్ష్యంగా వాడడం శాంతిభద్రతలకు ప్రమాదమని మంథని ఎస్ఐ రమేష్ హెచ్చరించారు. ఇరువర్గాల మధ్య విభేదాలు రెచ్చగొట్టే పోస్టులు, కామెంట్లు పెడుతున్న ఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినట్లు తెలిపారు. సత్యాసత్యాలు తెలుసుకోకుండా ప్రేరేపించే వీడియోలు, ఫోటోలు, వ్యాఖ్యలు పెట్టడం చట్ట విరుద్ధమని, ఇటువంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రేరేపించే పోస్టులు కనపడిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాజంలో శాంతి, సహనం పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఎస్ఐ రమేష్ సూచించారు.




# బొగ్గు ఉత్పత్తి ని దెబ్బతీస్తున్న హాజరు సంక్షోభం...!

- **కౌన్సిలింగ్ నోటీసులపై కార్మికుల ఆందోళన – ఏఐటియుసి ఒత్తిడితో యాజమాన్యం వెనక్కి**
- **సొంతింటి పథకంపై రాజకీయాలు వద్దు**

**పెద్దపెల్లి, నవంబర్ 20(డిడి9 వార్త):**
సింగరేణిలో 40% కార్మికులు హాజరు కాకపోవడంతో యాజమాన్యం 150 మస్టర్లు తప్పనిసరి సర్క్యులర్ జారీ చేసింది. దీనిపై కార్మికుల్లో ఆందోళన నెలకొనడంతో, రెగ్యులర్‌గా హాజరయ్యే వారిని కూడా 16/20 మస్టర్లు చేయలేదని కౌన్సిలింగ్‌కు పిలిచిన విధానాన్ని ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకించింది. ఒత్తిడితో యాజమాన్యం ఆ విధానాన్ని ఉపసంహరించుకునేందుకు అంగీకరించింది. జిడికె-2 ఇంక్లైన్ గేట్ మీటింగ్‌లో ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ... బొగ్గు ఉత్పత్తికి హాజరు శాతం కీలకమని, అనవసరంగా కార్మికులపై ఒత్తిడి చేయడం సరైంది కాదని హెచ్చరించారు. సొంతింటి పథకం విషయంలో 2009లోనే ఏఐటియుసి ప్రపోజ్ చేసిందని, ఇప్పుడు కొన్ని సంఘాలు చేసిన విమర్శలు రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆయన తేల్చి చెప్పారు. యాజమాన్యం ఏర్పాటు చేసిన కమిటీ రిపోర్ట్ ప్రకారం త్వరలో పథకం అమలు చేస్తామని తెలిపారు. కార్మికులకు ప్రమోషన్లు, ఖాళీల భర్తీ, విజిలెన్స్ కేసుల పరిష్కారం, హైదరాబాదులో స్వంత కార్పొరేట్ హాస్పిటల్ ఏర్పాటుపై కూడా ఏఐటియుసి కృషి కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మడ్డి ఎల్లాగౌడ్, పోషం, అక్బర్ అలీ, రంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# దసలి పట్టు రైతు లను ప్రభుత్వం ఆదుకోవాలి



- **బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డీ**

**మహాదేవపురం నవంబర్ 20 ( డిడి 9 వార్త )**
ప్రతికూల వాతావరణ ప్రభావంతో నష్టపోయిన దస లిపట్టు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకుడు నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. మహాదేవపూర్ లో సాగుచేస్తున్నటువంటి పట్టు పురుగుల తోటలను ఆయన గురువారం నాడు సందర్శించారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన సుమారు 100 కుటుంబా లకు చెందిన పేదవారు దసలి పట్టు పురుగుల పెంపకం పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, గత నెలలో కురిసిన వర్షాలకు, వాతావరణ మార్పుల కారణంగా వైరస్ వ్యాప్తి చెంది కాయ పోసే దశలో చనిపోవడం జరిగిందని అన్నారు. దసలి పంటపై ఆధారపడి జీవించే రైతుల కుటుంబాలకు లక్ష నుండి రెండు లక్షల వరకు నష్ట పోయారని,ప్రభుత్వం వెంటనే కుటుంబానికి 50,000 చొప్పున నష్ట పరిహారం అందిచాలని,వీరికి భీమా సౌకర్యం కూడా కల్గించాలని, అలాగే దసలి గుడ్లు కూడా ఉచితంగా ఇవ్వాలని, పట్టు పరిశ్రమ శాఖ లో ఉన్నటువంటి 500 పైగా ఉద్యోగాలను పట్టు పురుగుల పెంపకం దారుల కుటుంబాల పిల్లలకు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్, బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్, వంశీ, పూర్ణచందర్, వెంకటేష్, కొక్కు రాకేష్ లతో పాటు దసలి పట్టు రైతులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

- **బాధిత కుటుంబాలకు భరోసా**

**డి డి 9 వార్త, వెంకటాపూర్ :**
వెంకటాపూర్(రామప్ప)మండలంలోని నల్లగుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుమండల మధూకర్ రెడ్డి పరమపదించారు. మరియు బూరుగుపేట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులుపాలెపు.సతీష్ రావు తల్లి మరణించగా వారి పార్థివదేహలకు పూలమాలవేసి,నివాళులు అర్పించి,వారి కుటుంబాలను పరామర్శించిన మంత్రిసీతక్క కోడలుకుంజా. కుసుమాంజలిసూర్య

ఈ కార్యక్రమంలో భాగంగా/బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుబైరెడ్డి.భగవాన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్బండి. శ్రీనివాస్,జిల్లా యూత్ కార్యదర్శినేపాల్ రావు,నల్లగుంట సీనియర్ నాయకులు పిన్నీరెడ్డి.రాజిరెడ్డి,గ్రామకమిటీ అధ్యక్షులునర్సిరెడ్డి,పొలసాని.భీంరావు, పిఎసిఎస్ చైర్మన్మాడుగుల.రమేష్,మాజీ సర్పంచ్ రాజమొగిలి,జయపాల్ రెడ్డి ,రత్నాకర్ రావు,తిరుపతిరావు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.





# మంగపేటలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి పిహెచ్‌సీని పరిశీలింపు

**మంగపేట, నవంబర్ 20డీడీ 9వార్త**

మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గోపాల్ రావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సీలోని రిజిస్టర్లు, రికార్డులు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల నివేదికలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం చుంచుపల్లి మరియు మంగపేట పిహెచ్‌సీల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి, సేవల నాణ్యత, ప్రజలకు చేరవేతలో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు అందించారు. సమీక్షా కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. పావన్ కుమార్ సిబ్బందికి ఎన్ సి డి స్క్రీనింగ్ శిక్షణను అందించారు. డయాబెటిస్, హైపర్‌టెన్షన్, క్యాన్సర్ వంటి అసంక్రమ వ్యాధుల గుర్తింపు, డేటా నమోదు, ఫాలోఅప్ విధానాలపై ప్రాక్టికల్ మార్గదర్శకాలను అందించారు.

ఈ కార్యక్రమంలో మంగపేట పిహెచ్‌సీ వైద్య అధికారి డా. స్వప్నిత , చుంచుపల్లి పిహెచ్‌సీ వైద్య అధికారి డా. యమున , ఇరు కేంద్రాల ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. అదనంగా జిల్లా కోఆర్డినేటర్ వెంకట్ కూడా ఎన్ సి డి కార్యక్రమ సమీక్షలో పాల్గొన్నారు.



# పద్మావతి కాలనీలో వ్యాల హరీష్ రెడ్డి పర్యటన

- **కాలనీ వీధుల్లో పర్యటించి ప్రజల ముచ్చటించిన యువ నేత**
- **పెద్దలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ అధినేత**

**పెద్దపెల్లి, నవంబర్ 20(డిడి9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మావతి కాలనీని బీఆర్ఎస్ నాయకుడు వ్యాల హరీష్ రెడ్డి సందర్శించారు. డిడి9 వార్త పెద్దపల్లి బ్యూరో జర్నలిస్టు నాగండ్ల రవికుమార్ గురుస్వామి నివాసాన్ని వచ్చిన ఆయన, తరువాత కాలనీ వీధిలో పర్యటించి స్థానిక ప్రజలతో ముచ్చటించారు, తరువాత కాలనీ పెద్దలతో కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ అభివృద్ధికి కావాల్సిన మౌలిక సదుపాయాలన్నింటినీ రానున్న కేసీఆర్ ప్రభుత్వంలో ప్రాధాన్యంగా పరిష్కరిస్తామని హరీష్ రెడ్డి హామీ ఇచ్చారు. రామగుండంను సుందర నగరంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పెరటి ప్రభాకర్ రెడ్డి, అంబటి సతీష్, కిరణ్ తదితరులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో పోలాడి శ్రీనివాస్, అమ్మరాజు గురుస్వామి, భాస్కర్ రెడ్డి గురుస్వామి, బొంతల భానుప్రసాద్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మనుగడకై,కార్మిక సమస్యల పరిష్కారం కై ఐక్యఉద్యమానికి సిద్ధం కావాలి

- **8 కార్మిక సంఘాల నేతల పిలుపు.**

**డిడి9వార్త/రామగుండం నవంబర్ 20:**




సింగరేణి కొత్తగనులు ఇవ్వకుండా ,ఉన్న బావులను అమ్మకాలకు పెడుతూ సింగరేణికి మనుగడ లేకుండా చేస్తున్న మోడి ప్రభుత్వ విధానాల వల్ల పెనుప్రమాదం నెలకొంద ని మరోవైపు యాజమాన్యం కార్మికుల ఉద్యోగాలను తొలగించేందుకు 150.మస్టర్ల పేరుతో, నిర్బంధ సర్కులర్ల పేరుతో కార్మికులను ఇబ్బంది లకు గురిచేస్తుందని బొగ్గు గనుల అమ్మకాలకు వ్యతి రేకంగా,సింగరేణి పరిరక్షణ,నూతన గనులు,కార్మిక సమస్యల పరిష్కారాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని సింగరేణిని పరిరక్షణకై ఉద్యోగా లు, నిర్బంధ సర్కులర్ రద్దుకు ఉద్యమానికి సిద్ధం కావాలని సింగరేణి కార్మికుల కు వివిధ కార్మిక సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు.గోదావరిఖని సిరి ఫంక్షన్ హాల్ లో మాదాసి రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన కార్మిక సంఘాల సమావేశంలో మాదాసి రామ్మూర్తి(టిజి బి కేఎస్)తుమ్మల రాజిరెడ్డి(సిఐటియు) జే.సీతారామయ్య(ఐ ఎఫ్ టీ యు) కామేరా గట్టయ్య(టి ఎస్ యు ఏస్)మని రాంసింగ్(టిఎన్టియుసి)కే. విశ్వనాధ్(ఐఎఫ్టియు) పోచమల్లు(ఎఐఎఫ్టియు) మహేందర్(ఎస్ జీ కే ఎస్) సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం నిర్బంధపు సర్కిలర్లు ప్రయోగిస్తుందని ఎ పద్ధతిలో నైనా. పెద్ద సంఖ్యలో కార్మికులను ఇంటికి పంపించాలని చూస్తుందని వేధింపులు, నిర్బంధ చర్యలను ప్రయోగిస్తుందని విమర్శించారు.బిఆఎఫ్ ఆర్ లోకి వెళ్లిన సింగరేణి సంస్థను కార్మికులు రేయంబగళ్ళు శ్రమించి రక్తతర్పణతో ప్రాణాలర్పించి గత 28 సంవత్సరాలుగా లాభాల బాటలో నడిపిస్తున్నారని తెలిపారు.సింగరేణిలో కొత్త బావులకుఅనుమతించకుండా ఉన్న బావులను వేలం పాటల ద్వారా ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు.సింగరేణి సంస్థ ను కాపాడుకునేందుకు కార్మికులు,కార్మిక సంఘాలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు విజ్ఞప్తి చేశారు. సింగరేణి మనుగడను కాపాడు కోకుంటే బొగ్గుబావులఅమ్మకం తో సింగరేణి సంస్థకు మరణ శాసనం రాసినట్లు అవుతుంద ని వారు స్పష్టం చేశారు.25.11.25న సింగరేణి పరిరక్షణ ఉద్యమ రూపకల్పన.కార్మిక సంఘాల ఐక్య సమావేశంలో బొగ్గుగనుల అమ్మకానికి వ్యతిరేకంగా నూతనబావుల సాధనకోసం కార్మికులను ఇంటికి పంపించే నిర్బంధ పద్ధతులకు వ్యతిరేకంగా,కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యచరణ చేసేందుకు,డిమాండ్స్ రూపొందించి కార్యచరణ ప్రకటించేందుకు ఈనెల 25న గోదావరిఖనిలో మరో సారి సమావేశాన్ని జరుపుకోవాలని నిర్ణయం చేయడం జరిగింది. గుర్తింపు సంఘం ఏఐటీయూ సీ,ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీ యూసీలను ఐక్య ఉద్యమంలో భాగస్వాములను చేసేందుకు మరోసారి ప్రయత్నంచేయాలని కార్మిక సంఘాల నిర్ణయం చేయడం జరిగింది. ఈ సమావేశంలో కార్మిక సంఘాల జే ఏ సీ. నాయకులు ఐ కృష్ణ,రాజమౌళి, నీరటి రాజయ్య, జీ రాములు, కే,నిమ్మకాయల ఏడుకొండలు, ఈ నరేష్, దామోదర్ రెడ్డి, బేక్కం వీరేందర్,వెంకటస్వామి,కొండి శ్రీనివాస్,కుమారస్వామి, రత్న కుమార్, ఐ రాజేశం,డి లక్ష్మణ్, ఏ సంజీవ్,ఎం ఏబేగ్,రాయపోచం,బి రాంచందర్. తదితరులు పాల్గొన్నారు.

# అనుభవం ఉన్నవారికి సీనియర్ మేటుగా అవకాశం ఇవ్వాలని కార్యదర్శి కి వినతి

**డిడి9 వార్త, వెంకటాపూర్ :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో ఈరోజు మాహత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో సీనియర్ మేట్ నియమాకానికి గ్రామస్తులందరి సమక్షంలో ఉపాధి హామీ పథకంలో సీనియర్ మేటుగా గతంలో పనిచేసిన ఆరు సంవత్సరాల అనుభవం ఉన్నవారికి మాత్రమే అవకాశం కల్పించాలని ఇతరులకు అవకాశం ఇవ్వకూడదు అని ఇట్టి నియమాకాన్ని గ్రామ సభ నిర్వహించి గ్రామ ప్రజల సమక్షంలో నిర్ణయం తీసుకోవాలని ఇంచెంచెర్వుపల్లి గ్రామ కార్యదర్శి మద్ది మహేందర్ కి గ్రామస్తులు 80 మంది సంతకాలు చేసిన వినతి పత్రాన్ని గ్రామస్తులందరూ కలసి అందజేయడం జరిగింది.

ఈ విషయాన్ని మండల అధికారులు మరియు జిల్లా అధికారులు స్పందించి గతంలో పనిచేసిన మెట్లకు అవకాశం కల్పించగలరని గ్రామస్తులు కోరడం జరిగింది.



# నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌కి ఎంపికైన ఖని విద్యార్థిని

- **ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ప్రతిభకు రాష్ట్ర స్థాయి గుర్తింపు**
- **జాయింట్ డైరెక్టర్ చేతుల మీదుగా సన్మానం**

**పెద్దపెల్లి, నవంబర్ 20(డిడి9 వార్త):**


గుజరాత్ అహమదాబాద్‌లో నవంబర్ 22 నుంచి 28 వరకు జరగనున్న నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ (ఎన్ ఐ సి)కు ఎన్నికైన ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ దుర్గం మహేశ్వరిను కళాశాల విద్యా జాయింట్ డైరెక్టర్ కెప్టెన్ అండ్ ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్ రాజేంద్ర సింగ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవలో పాల్గొని సమగ్ర వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ద్వారా జాతీయ స్థాయి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు. ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా మాట్లాడుతూ... మొత్తం శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఎంపికైన ఇద్దరి వాలంటీర్లలో మహేశ్వరి ఒకరని, ఇది కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. సాంబశివరావు - రెండు ప్రత్యేక శిబిరాలు సహా అన్ని కార్యక్రమాల్లో మహేశ్వరి చూపిన నిజాయితీ, అంకితభావం ఈ ఎంపికకు కారణమని తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్వరి మాట్లాడుతూ... ఎన్ఎస్ఎస్ తనలో ధైర్యం, క్రమశిక్షణ, సేవాభావం పెంచిందని, జాతీయ స్థాయి శిబిరానికి ఎంపిక కావడం తనకు గొప్ప గౌరవమని పేర్కొంది. తరువాత జాయింట్ డైరెక్టర్ చేతుల మీదుగా కమ్యూనల్ హార్మనీ వీక్ పోస్టర్‌ను ఆవిష్కరించి, మొక్కను అందించి, శాలువాతో మహేశ్వ





# స్మశాన వాటికలో కనీస వసతుల కోసం బీజేపీ నిరసన

- **నీటి, లైటింగ్, రోడ్డు వసతులు వెంటనే కల్పించాలని డిమాండ్**
- **ఒక రూపాయి దహన సేవలు నిలిపివేతపై తీవ్ర విమర్శలు**



**పెద్దపెల్లి, నవంబర్ 20(డిడి9 వార్త):**
రామగుండం జనగామ స్మశాన వాటిక వద్ద ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ జనగామ మండల అధ్యక్షులు గుండ బోయిన భూమయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. దహన కార్యక్రమాలకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ చర్య చేపట్టారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ... స్మశాన వాటికలో నీటి సదుపాయం, లైటింగ్, రోడ్డు, స్నాన గదులు, మంచినీటి సౌకర్యాలు వెంటనే ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ అధికారులను కోరారు. గతంలో ఒక రూపాయికి అందించిన దహన సేవలు నిలిపివేయడం ప్రజలకు భారమైందని అన్నారు. కూల్చివేతలే ఎజెండాగా పెట్టుకున్న ఎమ్మెల్యే ప్రజల ప్రాధమిక సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, మిట్టపల్లి సతీష్, పిడుగు కృష్ణ, గోగుల రవీందర్ రెడ్డి, మచ్చ విశ్వాస్, రమేష్, అంజి, మహేందర్, సునీల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జన సేవాదళ్ శిక్షణ

- **జన సేవాదళ్(రెడ్ షర్ట్ వాలంటరీ ) శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు**



**చర్ల, నవంబర్ 20 (డిడి 9 వార్త)**
చర్ల మండలంలోని తిప్పాపురం గ్రామంలో గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కి భారత గడ్డపైన వందేళ్లు అయిన సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే శత వసంతాల ఉత్సవాల ముగింపు బహిరంగ సభలో ఐదు లక్షల మందితో నలభైఐదు దేశాల ప్రతినిధులు హాజరవుతున్న సందర్భంగా శత వసంతాల వేడుకలతో సిపిఐ కు పూర్వ వైభవం వస్తుందని అన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచేందుకే ఈ జన సేవాదళ్ ని సంక్షోభ సమయంలో ప్రజలకు భరోసా కల్పించేందుకు యువతకు ఈ శిక్షణ అవసరమని సామాజిక సేవా కార్యక్రమాల్లో జనసేన భాగస్వామ్యం కావాలని, అందుకే భద్రాద్రి జిల్లా నుంచి మూడువేల మంది ఎర్రసైనికులను సిద్ధం చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా పది కేంద్రాలలో జన సేవాదళ్ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. నైపుణ్యంతో కూడిన జన సేవాదళ్ (రెడ్ షర్ట్ వాలంటరీ) శిక్షణను ఇవ్వటానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణ కుమార్ పాల్గొని ఇన్స్ట్రక్టర్ గా శిక్షణను ఇచ్చారు. శిక్షణ పొందుతున్న 200 మంది యువతతో పాటు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, సిపిఐ మండల కార్యదర్శి నుప పోతయ్య., మండల సహాయ కార్యదర్శులు కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, మండల కార్యవర్గ సభ్యులు నుప తిరుపతిరావు, పాలంచ రామారావు, కోడిరెక్కల రాజారావు, కట్ట నాగేశ్వరరావు, మండల ఆర్గనైజర్ ఎస్ కే జాకీర్ హుస్సేన్, నూప మోతీరు, కల్లూరి సీతారాములు, మడకం చుక్కయ్య, మడకం వెంకట్, దబ్బా శంకర్, నూప రాము, సున్న వెంకటరావు, కొమర వెంకటేష్ పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా చారుగుళ్ల

**భద్రాచలం, నవంబర్ 20 డిడి9 వార్త**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా చారుగుళ్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఖమ్మం పట్టణం వాసవి గార్డెన్స్ లో జరిగిన నూతన సంవత్సరం 2026 కాలానికి ఉమ్మడి ఖమ్మంజిల్లా గవర్నర్ నియామక ప్రక్రియలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా చారుగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ వి 106 ఏ ను సేవా కార్యక్రమాల్లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లో ప్రథమ స్థానంలో ఉంచడానికి శాయశక్తుల ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తోకల నాగేశ్వరరావు, అద్దంకి శ్రీనివాసమూర్తి, రీజియన్ చైర్మన్ సీమకుర్తి రాజ మనోహర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రేపాక ధనుంజయ రాజ మనోహర్ పాల్గొన్నారు.



# కీలక ఖనిజాల్లో తెలంగాణ ముందంజ

- **నీతి ఆయోగ్ కీలక ఖనిజ కమిటీలో సింగరేణికి స్థానం**

**పెద్దపెల్లి, నవంబర్ 20(డిడి9 వార్త):**
తెలంగాణ కీలక ఖనిజ రంగంలో ముందుకు సాగుతున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. నీతి ఆయోగ్ ఏర్పాటు చేసిన జాతీయ కీలక ఖనిజ కమిటీలో సింగరేణి సీఎండీని సభ్యునిగా నియమించడం రాష్ట్రానికి వచ్చిన గౌరవమన్నారు. సింగరేణి ఇప్పటికే బంగారం, రాగి అన్వేషణ లైసెన్సులు సాధించిందని, పలురాష్ట్రాలు సింగరేణి మోడల్‌ను ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు. గ్రీన్ ఎనర్జీ విస్తరణకు ఎన్జీఈఎల్‌తో ఒప్పందం కుదిరిందని తెలిపారు. రాజస్థాన్‌తో కలిసి 2300 మెగావాట్ల థర్మల్-సోలార్ ప్రాజెక్టులకు ఆ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం ఇవ్వడం హర్షనీయమని పేర్కొన్నారు. త్వరలో జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు.



# మూర్ఛతో స్పృహ తప్పిపోయిన వ్యక్తి తలకు గాయం స్పందించిన ఆటో డ్రైవర్లు

**బోనకల్,నవంబర్ 20,(డీడీ9 వార్త):**
మండల కేంద్రంలోని జగ్గయ్య పేట ఆటో స్టాండ్ వద్ద గురువారం చిరంజీవి(50) మూర్ఛతో స్పృహ తప్పిపోయి పడిపోగా తలకుగాయం అవ్వడంతో స్టాండ్ లో గల ఆటో వర్కర్స్ మానవత్వంతో స్పందించిట్ 108 కి సమాచారం అందించగా, 108 సిబ్బంది కోట బానుసహన్ ,మిడిదిడీ మిథున్ చక్రవర్తి తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోనీ ప్రథమ చికిత్స అందించారు.





# ఎంపి ఓ గా బాధ్యతలు స్వీకరించిన జి మహేందర్

**మంగపేట నవంబర్ 20డీడీ 9వార్త**
మంగపేట మండలంలోని పత్రిక మరియు మీడియా మిత్రులకు సమ్మక్క-సారాలమ్మ జాతర ఏర్పాట్లలో భాగంగా ప్రస్తుతం మంగపేట మండల పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న పి. శ్రీనివాస్ తాడ్వాయి మండలానికి డిప్యూటేషన్ పై వెళ్లియున్నారు. తాడ్వాయి మండలంలో పని చేస్తున్న జి. మహేందర్ డిప్యూటేషన్ పై మంగపేట మండల పంచాయతీ అధికారిగా నియమించబడి,గురువారం మంగపేట మండలంలో తన పదవీ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. ఈ మార్పు సంబంధించి తెలియచేసిన సమాచారం సాధారణ ప్రజా, పత్రిక, మీడియా మిత్రులందరికీ అందించబడుచున్నది.



# రహదారి సమస్యలపై మంగపేట ఎస్సై టివిఆర్ సూరి పరిశీలన

**మంగపేట, నవంబర్ 20డీడీ 9వార్త**
మంగపేట మండలంలో స్థానిక రహదారి దుస్థితిపై ప్రజలు వ్యక్తం చేసిన ఆందోళనల నేపథ్యంలో అధికారులు సంఘటన స్థలాన్ని పర్యవేక్షించారు. రహదారిపై ఏర్పడిన పెద్దపెద్ద గుంతలు, మురికినీరు నిలిచి ఉండటం వలన వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సంబంధిత శాఖాధికారులు సైట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పరస్పరం చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించారు. పర్యవేక్షణ సమయంలో పోలీసులు, గ్రామస్థులు, స్థానిక మహిళలు కూడా హాజరై రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు తెలిపారు గత కొంత కాలంగా ఈ రహదారి ప్రమాదాలకు కారణమవుతుందని, వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని పేర్కొన్నారు. అధికారులు సమస్యను ఉన్నతాధికారులకు నివేదించి శీఘ్రమే మరమ్మతు పనులు చేపడతామని హామీ ఇచ్చినట్లు సమాచారం.



## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

**భద్రాచలం, నవంబర్ 20 డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారికి గురువారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు.



## బెస్ట్ ప్రాక్టీస్ ఎంపిక ఉపాధ్యాయులకు సీసీఆర్టి శిక్షణ

- **ఎస్సీఈఆర్టి డైరెక్టర్ రమేశ్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయుడు మోహన్ కుమార్**

**భద్రాచలం నవంబర్ 20 డిడి9 వార్త**

తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తమ అభ్యాసాలు ఎంపికైన ఉపాధ్యాయులకు సీసీఆర్టి (సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్) శిక్షణకు అవకాశం కల్పించిన ఎస్సీఈఆర్టి డైరెక్టర్ శ్రీ రమేశ్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ ఈరోజు హైదరాబాద్‌లోని ఎస్సీఈఆర్టి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

202526 సంవత్సరానికిగాను జిల్లాల వారీగా, రాష్ట్రస్థాయిలో బెస్ట్ ప్రాక్టీసెస్ కింద ఎంపికైన ఉపాధ్యాయులకు మాత్రమే ఈ ఏడాది సీసీఆర్టి శిక్షణకు పంపించాలని డైరెక్టర్ రమేశ్ తీసుకున్న నిర్ణయం వల్ల, రాష్ట్రంలో సుమారు 100 మందికి పైగా ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు న్యూఢిల్లీ, రాజస్థాన్, జార్ఖండ్ వంటి వివిధ ప్రాంతాలలో శిక్షణ పొందే అవకాశం దక్కింది.

ఈ క్రమంలోనే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం నుండి ఎస్జీటీ కేడర్‌లో మోహన్ కుమార్ శిక్షణకు వెళ్లగలిగినందుకు తన సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, డైరెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా, మోహన్ కుమార్ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం తరపున స్వామి వారి వస్త్రంతో రమేశ్ గారిని సత్కరించారు. స్వామి వారి కల్యాణ లడ్డూ ప్రసాదాన్ని, కళ్యాణ తలంబ్రాలు అందించారు. అనంతరం, భద్రాచలంలో జరగనున్న ధనుర్మాస ఉత్సవాలకు విచ్చేసి, శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని దర్శించుకోవాలని ఆయనను ఆహ్వానించారు.

## కాంట్రాక్టు ఉద్యోగుల కోసం ఇఎస్ఐ వైద్య సేవలపై అవగాహన సదస్సు

- **ఇఎస్ఐ నమోదు, ప్రయోజనాలపై ఆర్జీ-1 జిఎం కార్యాలయంలో కార్యక్రమం**

**పెద్దపెల్లి, నవంబర్ 20(డిడి9 వార్త):**

రామగుండం ఆర్జీ1 జిఎం కార్యాలయంలో కాంట్రాక్టు ఉద్యోగులు, వారి కుటుంబాలకు ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ (ఇఎస్ఐ) ద్వారా అందే వైద్య సదుపాయాలపై సదస్సు నిర్వహించారు. ఆర్జీ1,2,3 అండ్ భూపాలపల్లి ఏరియాల్లో పౌర నిర్మాణం, హౌస్‌కీపింగ్, భద్రత, రవాణా, తోటపనులు వంటి విభాగాల్లో పని చేసే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను దృష్టిలో ఉంచి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ డి. కగేశ్వర్ రావు మాట్లాడుతూ— కాంట్రాక్టర్ల ఉద్యోగుల అభ్యర్థనల మేరకు ఇఎస్ఐ పోర్టల్‌లో నమోదుకు అథారిటీ ఆమోదం తెలిపిందన్నారు. రూ.21,000 లోపు వేతనం పొందే ఉద్యోగులు, వారి కుటుంబాలకు అనారోగ్యం, ప్రసూతి, వైకల్యం, ప్రమాదాల్లో రక్షణ కల్పించడానికి ఇ.ఎస్.ఐ.సి ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఆర్జీ1 యస్ఓ టు జిఎం చంద్రశేఖర్, ఇ.ఎస్.ఐ.సి అధికారులు కిరణ్ కుమార్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారులు, కాంట్రాక్టర్లు, సంక్షేమాధికారులు పాల్గొన్నారు.



## వరద బాధిత కుటుంబాలకు దుస్తులు నిత్యవసర వస్తువుల పంపిణీ..

- **పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లంవెంకట్రావు.**
- **స్థానిక సిఐ, ఎస్సై,ఫారెస్ట్ అధికారులు..**

**నవంబర్20.డిడి9 వార్త వెంకటాపురం.**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం కాఫీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోడాన్ భాస్కో సంస్థ వారి యొక్క సహకారంతో వెంకటాపురం, వాజేడు మండలాల్లోని వరదకి గురైన 400 బాధిత కుటుంబాలకు కాఫీడ్ సంస్థ వారు నిత్యావసర సరుకులు, చాపలు, దుస్తులు తదితర వస్తువులు వారి ఆఫీస్ ఆవరణలో పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, స్థానిక సీఐ ముత్యం రమేష్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మాట్లాడుతూ ఈ సేవ కార్యక్రమాలు కాఫీడ్ సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లో చాలా జరుగుతున్నాయని అభినందించారు. అదేవిధంగా సంస్థ వారు గిరిజనుల యొక్క పిల్లల చదువు మధ్యలో ఆగిపోకుండా ముందుకు కొనసాగించడానికి కూడా పాటుపడి వారి యొక్క అభివృద్ధికి ఇంకా మెరుగుగా కృషి చేయగలరని విన్నవించారు. ఎస్సై తిరుపతి రావు మాట్లాడుతూ ఈ సంస్థ యొక్క సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలలో చాలా అభివృద్ధి జరుగుతుందని మారుమూల ప్రాంతాలలో వారి సేవ అభినందనీయమని కొనియాడారు. కాఫీడ్ సంస్థ డైరెక్టర్ లుర్ద్ రాజ్ మాట్లాడుతూ గిరిజనులు వారి యొక్క భవిష్యత్తు కోసం వారి పిల్లలను బాగా చదివించి ఒక అడుగు ముందుకు వేయాలని మరియు వారి సాంప్రదాయాలు ఆచారాలు పండగలు మర్చిపోకుండా వాటిని క్రమబద్ధంగా జరుపుకుంటూ వారి యొక్క ఉనికిని చాటుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు కూడా కఫేడ్ సంస్థ మరియు డాన్ బాస్కో సంస్థ వారిని వారి యొక్క సేవ కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు.



**వరద బాధితులకు అందించిన వస్తువులు.**

బియ్యం 10 కేజీలు, సెనగలు కేజీ, కందిపప్పు కేజీ, మైసూర్ పప్పు కేజీ, గోధుమపిండి రెండు కేజీలు, తదితర నిత్యావసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి ములుగు జిల్లా ఎఫ్డిఓ, ఎఫ్.ఎస్.ఓ, పి.ఎ.సి చైర్మన్ చిడంమోహన్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు, బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు చిట్టెం రవికుమార్, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు చిడం సాంబశివరావు, సంస్థ యొక్క డైరెక్టర్, కోఆర్డినేటర్లు, ఆనిమేటర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన రైతుల జీవనోపాధి మెరుగుదలకు కృషి: ఐటీడీఏ పీవో బి. రాహుల్

- **20 మంది రైతులకు హార్టికల్చర్ విశ్వవిద్యాలయానికి 'ఎక్స్‌పోజర్ యాత్ర'కు బస్సు ప్రారంభం**

**భద్రాచలం నవంబర్ 20 డిడి9 వార్త**

గిరిజన ప్రాంతాల్లో రైతుల జీవనోపాధిని మెరుగుపరచడానికి భారతీయ రూరల్ లైవ్లీహుడ్స్ ఫౌండేషన్ (బీఆర్ఎల్ఎఫ్) చేస్తున్న కృషిని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ అభినందించారు. గిరిజన గ్రామాల్లోని రైతుల జీవనోపాధి మెరుగుదల మరియు స్థిరమైన ఆదాయ వృద్ధిని పెంపొందించే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేస్తోందని ఆయన వెల్లడించారు.

చిన్న, సన్నకారు గిరిజన రైతులలో స్థిరమైన ఆదాయ అభివృద్ధిని ప్రోత్సహించే ప్రయత్నాల్లో భాగంగా, 20 మంది రైతులను తాడేపల్లిగూడెంలోని డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయంకు అవగాహన కోసం పంపడానికి ఏర్పాటు చేసిన 'బస్సును ఐటీడీఏ పీవో బి.రాహుల్ గురువారం జెండా ఊపి ప్రారంభించారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుమూల గిరిజన గ్రామాలలో ఉన్న రైతులకు వారి స్వల్ప భూములలో చేపల పెంపకం మరియు ఇతర వ్యవసాయ సంబంధిత ఆదాయ మార్గాలను తెలుసుకునేందుకు బీఆర్ఎల్ఎఫ్ ఈ యాత్రను ఏర్పాటు చేసిందని తెలిపారు. చర్ల మరియు దుమ్ముగూడెం బ్లాక్‌ల నుండి ఈ రైతులను తాడేపల్లిగూడెంలోని హార్టికల్చరల్ విశ్వవిద్యాలయం వరకు 'ఎక్స్‌పోజర్ యాత్ర' ద్వారా పంపి, అక్కడ వారికి వ్యవసాయానికి సంబంధించిన సలహాలు, సూచనలు అందిస్తారని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న కార్యకలాపాలను అర్థం చేసుకున్నందున, ఈ ఎక్స్‌పోజర్ సమయంలో వైవిధ్యభరితమైన మరియు వాతావరణస్థితిస్థాపక వ్యవసాయ నమూనాలను అన్వేషించాలని రైతులకు సూచించారు. రైతులు తిరిగి వారి గ్రామాలకు వచ్చిన తర్వాత వారి అభ్యాసాలను అర్థం చేసుకొని, ఈ ప్రాంతంలో జీవనోపాధి జోక్యాలను మరింత బలోపేతం చేయడానికి బీఆర్ఎల్ఎఫ్ సంస్థ సభ్యులు తగిన సూచనలు, సలహాలు అందించాలని పీవో బి.రాహుల్ అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, బీఆర్ఎల్ఎఫ్ సంస్థ ఆర్గనైజర్ నీరజ్, బీఆర్ఎల్ఎఫ్ టీం లీడర్ రాజ్ కృపాల్ మరియు సంస్థ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

- ఏటూరు నాగారం పోలీసులు సక్సెస్

**ఏటూరు నాగారం నవంబర్ 20(డిడి9 వార్త)**

ములుగు జిల్లా ఏటూరు నాగారం పరిధిలో గత నెల అక్టోబర్ 13, 2025 న జరిగిన ట్రాక్టర్-ట్రాలీ దొంగతనం కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఏటూరు నాగారం గ్రామానికి చెందిన దొడ్డ సాంబయ్య తన ట్రాక్టర్‌ను అమ్మ హాస్పిటల్ పక్కన పార్క్ చేసి ఉంచగా గుర్తు తెలియని దొంగలు ట్రాక్టర్( TS 25 c 3624) మరియు ట్రాలీ( AP 26 AT 9071) దొంగిలించారు. సాంబయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ములుగు జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఆదేశాల మేరకు, ఏటూరు నాగారం అడిషనల్ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. రొటీన్ చెక్‌లో దొంగ అరెస్ట్ (19112025) ముళ్లకట్ట బ్రిడ్జ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్‌ఐలు రాజ్‌కుమార్, నరేష్‌లు ఒక



వ్యక్తిని అనుమానాస్పదంగా గుర్తించారు. ట్రాక్టర్‌పై వస్తూ పోలీసులను చూసి పరారయ్యేందుకు ప్రయత్నించిన వ్యక్తిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్‌ను పరిశీలించగా అది ఇటీవల ఏటూరు నాగారంలో దొంగతనం జరిగినదేనని నిర్ధారించారు. నిందితుడి వివరాలు నేరం ఒప్పుకోలు పట్టుబడిన నిందితుడు: పుప్పాల సాయి ప్రకాష్ వెంకటేశ్వరరావు వయస్సు: 42 సంవత్సరాలు కులం: కాపు వృత్తి: ట్రాక్టర్ మెకానిక్ భూపాలపట్నం, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ ప్రాథమిక విచారణలో సాయి ప్రకాష్ తన స్నేహితుడు యాలం గణపతితో కలిసి అక్టోబర్ 13వ తేదీన ఏటూరు నాగారానికి వచ్చి దొడ్డ సాంబయ్య ట్రాక్టర్-ట్రాలీని దొంగిలించామని ఒప్పుకున్నాడు. దొంగలు ట్రాక్టర్‌ను తమ ఊరికి తీసుకెళ్లి పొలం వద్ద దాచిపెట్టినట్లు, ఈరోజు వరంగల్‌కు తీసుకెళ్లి అమ్మేందుకు బయలుదేరినప్పుడు పోలీసులకు పట్టుబడినట్లు తెలిపాడు.అంతేకాక,



2024లో చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను కూడా తాము దొంగిలించామని, ప్రస్తుతం ఆ ట్రాక్టర్ యాలం గణపతి వద్ద ఉన్నట్లు అంగీకరించాడు. రిమాండ్‌కు తరలింపు పోలీసులు నిందితుడిని, స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్‌తో కలిసి రిమాండ్ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరో నిందితుడు యాలం గణపతి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పోలీసులపై అభినందనలు ఈ కేసును విజయవంతంగా ఛేదించిన సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్‌ఐలు రాజ్‌కుమార్, నరేష్, హెడ్ కానిస్టేబుల్ బాబాజీ, కానిస్టేబుళ్లు గోపీ, చంద్రమోహన్, హరీష్ వారిని అడిషనల్ ఎస్పీ శ్రీ శివమ్ ఉపాధ్యాయ అభినందించారు



# లక్నో జంబోరి సదస్సు వెళ్తున్న స్కాట్స్ అండ్ గైడ్స్ కి పచ్చజెండా ఊపిన జీఎం

**పెద్దపెల్లి, నవంబర్ 20(డిడి9 వార్త):**

సింగరేణి ఆర్జీ 1 ఏరియా పరిధిలో భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ 19వ జాతీయ జంబోరి సదస్సు కోసం లక్నోకు బయలుదేరిన విద్యార్థులను ఆర్జీ 1 ఏరియా జీఎం డి. లలిత్‌కుమార్ కార్యాలయం వద్ద పచ్చజెండా ఊపి పంపించారు. మొత్తం 27 మంది విద్యార్థులు, 4గురు స్కౌట్స్-రోవర్స్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్కౌట్స్‌లో శారీరక-మానసిక దృఢత్వం, క్రమశిక్షణ, బాధ్యతా భావం పెరుగుతుందని జీఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ప్రతినిధులు, అధికారులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ భాధ్యులు, టీచర్లు పాల్గొన్నారు.




# ముక్కోటి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- భద్రాద్రికి 'ప్లాస్టిక్ రహిత' శోభ!
- సమన్వయంతో పనిచేయండి
- భద్రాద్రి జిల్లాకు మంచి పేరు తీసుకురండి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- డిసెంబర్ 20 నుంచి అధ్యయనోత్సవాలు
- భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష
- ఉత్తర ద్వార దర్శనం సెక్టార్లలో కట్టుదిట్టం
- బార్‌లు, బెల్టు షాపులు మూసివేత
- ప్రత్యేక ప్రణాళికతో పారిశుధ్య చర్యలు
- ఈ ఏడాది 'ఏరు ఫెస్టివల్' నిర్వహణ

**భద్రాచలం, నవంబర్ 20 (డీడీ9 వార్త):**

భద్రాచలంలో డిసెంబర్ 20 నుంచి ప్రారంభం కానున్న ముక్కోటి అధ్యయనోత్సవాలను విజయవంతం చేసి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జితేష్




వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. ఉత్సవాల ఏర్పాట్లపై గురువారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లాస్థాయి సమీక్ష సమావేశంలో కలెక్టర్ ముఖ్యంగా అధికారుల మధ్య సమన్వయాన్ని, 'ప్లాస్టిక్ రహిత భద్రాద్రి' లక్ష్యసాధనకై కృషి చేయాలని అధికారులను కోరారు.

**భక్తులకు పకడ్బందీ ఏర్పాట్లు**

పవిత్ర గోదావరి నదిలో జరిగే తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం లాంటి కీలక ఘట్టాలకు దేశవ్యాప్తంగా భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**ఉత్తర ద్వార దర్శనం సెక్టార్లు**

ఈ సమయంలో టికెట్లు లేకుండా ఎవరినీ సెక్టార్లలోకి అనుమతించవద్దని, ప్రోటోకాల్, వీవీఐపీ, వీఐపీ సెక్టార్లలోకి కేవలం పాస్‌లు ఉన్నవారిని మాత్రమే అనుమతించాలని స్పష్టం చేశారు. దేవస్థానం, రెవెన్యూ అధికారులు సెక్టార్ల నిర్మాణంలోనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**పారిశుధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత**

ఉత్సవాల సమయంలో పట్టణంలో పారిశుధ్య చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి అదనంగా పారిశుధ్య సిబ్బందిని తీసుకురావాలని జిల్లా



పంచాయతీ అధికారి (డీపీఓ) అనూషను ఆదేశించారు. ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.

**ఆహార భద్రత తనిఖీలు**

పట్టణంలోని హోటళ్లలో ఆహార భద్రత అధికారులు తప్పనిసరిగా తనిఖీలు చేపట్టాలని, సబ్‌కలెక్టర్ నిర్దేశించిన ధరలకే తినుబండారాలు విక్రయించేలా పర్యవేక్షించాలని పేర్కొన్నారు.

**బార్ షాపులు మూసివేత**

తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం సమయాల్లో భద్రాచలం పట్టణంతో పాటు ఏపీలోని యటపాక గ్రామంలో ఉన్న బార్ షాపులు, బెల్టు షాపులు మూసివేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు.

**ఏరు ఫెస్టివల్, మౌలిక వసతులు**

గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా 'ఏరు ఫెస్టివల్' నిర్వహించడం జరుగుతుందని, దీనికి సంబంధించిన ఏర్పాట్లు త్వరలోనే మొదలవుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించి పర్యాటకులను ఆకట్టుకునేందుకు కృషి చేస్తామన్నారు. భక్తుల కోసం గోదావరి ఒడ్డున ఏర్పాట్లను డిసెంబర్ 10వ తేదీ వరకు పూర్తి చేయాలని గృహ నిర్మాణం, పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు దుస్తులు మార్చుకునే తాత్కాలిక గదులు, మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి వసతి కల్పనలో వేగం పెంచాలని సూచించారు.

**విద్యుత్తు, భద్రత ఏర్పాట్లు**

విద్యుత్తు శాఖ అధికారులు ఆలయ పరిసరాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సమస్యలు, లోవోల్టేజీ సమస్యలను అధిగమించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ట్రాన్స్‌కో డీఈ జీవన్‌కుమార్‌కు దిశానిర్దేశం చేశారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఆలయ పరిసరాలు, మిథిలా స్టేడియం మార్గంలో అగ్నిమాపక శకటాన్ని అందుబాటులో ఉంచాలని, భక్తులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏర్పాట్లను ఐటీడీఏ పీవో బి. రాల్, సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ట సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు డివిజన్ స్థాయి సమీక్షలు నిర్వహిస్తూ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే, అనుబంధ ఆలయమైన పర్ణశాలలో సైతం ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో బి. రాల్, పాల్వంచ డీఎస్పీ సతీష్, అగ్నిమాపక శాఖ డీఎఫ్‌వో క్రాంతికుమార్, డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన తదితరులు పాల్గొన్నారు.



# వివాహిత మహిళపై లైంగిక దాడికి యత్నం

- **స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధిత మహిళ**
- **పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు**

**బోనకల్,నవంబర్ 20,(డీడీ9 వార్త):**

ఇంట్లో నిద్రిస్తున్న వివాహితపై యువకుడు అత్యాచారయత్నం చేసిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. బాధిత మహిళ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి సుమారు 10:30 సమయంలో బాధిత మహిళ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన అలవాల గోపి(26) అనే యువకుడు ప్రహరీ గోడ దూకి ఇంట్లోకి ప్రవేశించి నిద్రిస్తున్న మహిళ పై అత్యాచారం చేయటానికి ప్రయత్నించి నా కోరికలు తీర్చాలంటూ బలవంతం చేయగా, మహిళ కేకలు వేయటంతో పక్క గదిలో నిద్రిస్తున్న మహిళ భర్త లేచి వచ్చి,సదరు యువకుడ్ని అడ్డగించి,యువకుడి పట్టుకొని 100 కు ఫోన్ చేయటం జరిగిందని తెలిపారు.ఇదే విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. బాధిత మహిళా కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై పొదిలి వెంకన్న క్రైమ్ నంబర్ 227/25 యుఎస్ 296(B),74,351 (3) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# భద్రాచలంలో కల్తీ నెయ్యి దందా గుట్టు రట్టు!

- **65 కిలోల నకిలీ నెయ్యి, నలుగురు వ్యక్తులు అరెస్ట్**
- **పోలీసుల మెరుపు దాడిలో శ్రీరామ లాడ్జిలో పట్టుబడిన అంతర్రాష్ట్ర ముఠా**




**భద్రాచలం, నవంబర్ 20 (డిడి9 వార్త)**

భద్రాచలంలోని మెయిన్ రోడ్డులో గల శ్రీరామ లాడ్జ్ నందు కొందరు వ్యక్తులు కల్తీ నెయ్యిని తయారు చేసి అమ్ముతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, భద్రాచలం పోలీసులు గురువారం మధ్యాహ్నం మెరుపు దాడి చేసి అంతర్రాష్ట్ర కల్తీ నెయ్యి ముఠా గుట్టు రట్టు చేశారు. పై అధికారుల ఆదేశాల మేరకు, భద్రాచలం ఎస్.ఐ. వి. సతీష్ తన సిబ్బందితో పాటు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి సమక్షంలో శ్రీరామ లాడ్జ్‌లోని గదిలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన నలుగురు వ్యక్తులు కల్తీ నెయ్యి తయారు చేస్తూ పట్టుబడ్డారు. ఈ తనిఖీల్లో, కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన నలుగురు వ్యక్తులు కల్తీ నెయ్యి తయారు చేస్తుండగా అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితులు

1). మల్లిఖార్జున, 2). కే. శ్రీనివాస్, 3). షిఖరేశ్వర, 4). కే. మల్లిఖార్జునగా గుర్తించారు.

వారి వద్ద నుండి కల్తీ నెయ్యి తయారీకి ఉపయోగించే పరికరాలు, వస్తువులతో పాటు, డబ్బాలలో ప్యాక్ చేసిన సుమారు 65 కిలోల కల్తీ నెయ్యిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాదీనం చేసుకున్న ఈ కల్తీ నెయ్యి విలువ సుమారు రూ. 52,000 వరకు ఉంటుందని అంచనా.

కల్తీ నెయ్యి తయారు చేస్తున్న నలుగురు ముద్దాయిలను, స్వాధీనం చేసుకున్న వస్తువులతో సహా పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# నవ శకం,ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**బోనకల్,నవంబర్ 20,(డీడీ9 వార్త):**



మండల కేంద్రంలో ఉన్న దివ్య దయా చారిటబుల్ ట్రస్ట్ (క్రైస్తవ సేవ యూనిట్ ప్రాజెక్ట్) పూర్ ఫీడింగ్ డే కేర్ సెంటర్ వృద్ధాశ్రమంలో గురువారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.బోనకల్లు, చింతకాని, ముదిగొండ, మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్, మీడియాతో మాట్లాడుతూ మండలంలోని అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో చలి తీవ్రత పెరుగుతుందన్నారు.వృద్ధులు ఇబ్బందులు కలగకుండా తమ వంతు సహాయం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండలం నవ శకం ఇన్చార్జి, అంబేద్కర్ నాగరాజు,బోనకల్లు నవ శకం ఇన్చార్జి తోటపల్లి సురేష్, ముదిగొండ మండల ఇన్చార్జి, నారాపొంగు సైదులు, మరియు చింతకాని మండలం మాజీ ఎంపీపీ, పూర్ణయ్య,మరియు మధిర నియోజకవర్గం స్వేరో అధ్యక్షులు శాంపొంగు శ్యామ్, బోనకల్లు సిపిఐ మండల అధ్యక్షులు వెంగళ ఆనందరావు, కలకోట ఎంపీటీసీ కనకయ్య,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తోటపల్లి తిరుపతిరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు మర్రి కరణం, మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు (ఆర్టీఐ రిపోర్టర్) మాగి ముఖేష్, ప్రజా గొంతుక రిపోర్టర్ ఇరుగు పుల్లారావు, రిపోర్టర్ మంద అశోక్,అరుణ్,సిపిఐ సీనియర్ నాయకులు ఏసు,అంతోటి రవి,నాగిలిగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్,నాగలవంచ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో మద్యం నడవడానికీ వీలు లేదు

**హుజురాబాద్, నవంబర్ 20,(డీడీ9 వార్త):**

హుజురాబాద స్థానిక అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం పై అధికారులనే అనుమానినించే స్థాయికి ప్రజలు వస్తున్నారు, ఫిర్యాదులు అందిన రోజు నామ మాత్రంగా తనిఖీ లు చేసినట్టు నటిస్తున్నారని బడా బాబులను అధికారులే కాపాడుతున్నారని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబెర కోలుగురి సూర్యకిరణ్ తెలిపారు . హుజురాబాద ప్రాంతంలో మద్యం సిండికేట్ రానున్న రోజుల్లో నడవడానికి వీలులేదని . సామాన్య ప్రజలు అధిక ధరలకు మద్యం బెల్ట్ షాప్ లలో కొని నష్ట పోతున్నారని, దీని ద్వారా మద్యం మాఫియా యథేచ్ఛగా కోట్ల రూపాయలు నల్ల ధనాన్ని సంపాదిస్తూ ప్రభుత్వానికి పన్నులు ఎగ్గొడుతున్నారని వీరికి అధికారుల అండదండలు ఉన్నాయని అనుమానాన్ని వ్యక్తం చేసారు , ఈ విషయమై రానున్న రోజుల్లో కొత్త మద్యం పాలసి అమలు అయ్యాక జిల్లా కలెక్టర్ కు , రాష్ట్ర ఎక్సయిజ మంత్రి వరకు తీసుకెళ్లి ఈ మద్యం సిండికేట్ ను ఆధారాలతో సహా నిరూపిస్తూ తెలియ జేస్తామని , ప్రజలకు నష్టం జరిగే ఏ విషయాన్ని ఉపేక్షించ బోమని, మద్యం సిండికేట్ వారికీ అధికారుల మద్దతు ఉండకూడదని, భవిష్యత లో మద్యం మాఫియాను తొలగించాలని డిమాండ్ చేసారు .



# మండలంలో సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**దుమ్ముగూడెం(DD9 వార్త 20నవంబర్ 2025)**

వ్యవసాయాన్ని కార్పొరేటీరీకరించే కుట్ర జరుగుతుంది....మచ్చా వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి ఈరోజు దుమ్ముగూడెం మండలంలో వైయస్ భవన్ లో ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు శాఖా కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని కోరారు. చర్ల దుమ్ముగూడెం మండలాల్లో పెద్ద ఎత్తున పత్తి సాగు చేస్తున్నారని కానీ వీరు అమ్ముకోవాలంటే ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు. దుమ్మగూడెం మండలంలో సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రెండు మండలాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. సీసీఐ నిబంధనల పేరుతో పత్తి కొనుగోలు నుంచి తప్పించుకో చూస్తుందని అన్నారు. ఈ నిబంధనల వల్ల పత్తి రైతులు సీసీఐ కి అమ్ముకోలేక తక్కువ రేట్ కి ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకునే పరిస్థితి ఉందని అన్నారు. భారతదేశంలో 80% పైగా రైతులు చిన్న సన్న కారు రైతులని వీరిని వ్యవసాయ రంగం నుంచి దూర






# సైక్లిం(కిం)గ్ సేవియర్




**మంటలు ఎగసినా... మరణం దగ్గరైనా... పరుగెత్తేది మొదట ఫైర్ ఆఫీసర్‌నే నిత్యం ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఇంటికి చిరునవ్వును అందిస్తాడు అంతేకాదు సైక్లింగ్ ద్వారా రాష్ట్రంలో గుర్తింపు పొందడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో అతను సైక్లింగ్ లో సత్తా చాటాడు ఏజ్ జస్ట్ నంబర్ అని సాటి చెపుతూ ఫిట్నెస్ కి నిర్వచనం గా మారాడు సైక్లింగే అతడి ఊపిరిగా ...40 ఏళ్ల వయసులో... 4 వేల కిలోమీటర్లు తిరిగారు ...నిత్యం సైక్లింగ్ చేయడమే ఆయన దినచర్యగా గా మారింది బిఆర్ఎం, ఎల్ఆర్ఎం లలో అర్హత ఆరోగ్య సమాజం అతడి లక్ష్యం ప్రతి ఒక్కరూ శారీరక శ్రమ చేయాలనేదే ఆయన ఆశయం**

- **సాహసమే తన ఊపిరి**
- **ప్రాణాలకు తెగిస్తాడు**
- **అగ్నికి అడ్డుగా వెళ్తాడు**
- **ఆపదలో ఆదుకుంటాడు**
- **ఒక వైపు ఫైర్ ఆఫీసర్గా మరో వైపు సైక్లిస్ట్ గా గుర్తింపు**
- **ద్విపాత్రాభినయం చేస్తూ అందరూ మన్ననలు పొందుతాడు**
- **సైక్లింగ్ లో అతని స్టైలే వేరు**
- **రికార్డులు ఆయనకు షరా మామూలే**
- **నిత్య సాధకుడిగా జిల్లాలో ప్రత్యేకస్థానం**
- **నలభై ఏళ్ల వయసులోను అదే జోరు**
- **బిఆర్ఎం–ఎల్ఆర్ఎం రైడ్స్ అన్నీ క్లీన్ స్వీప్**
- **కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అలుపెరగని యాత్ర**







**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

అతడు ఒక జిల్లా స్థాయి అధికారి... పని చేసేది అగ్నిమాపక దళంలో... సాహసోపేత చర్యలు అతని వృత్తి ధర్మం... నిత్యం సైక్లింగ్ చేయడం ఆయనకు ఇష్టం... ఆ అధికారి ఎవరో కాదు ములుగు జిల్లా ఫైర్ అధికారిగా నియమితులైన అంగోతు నాగరాజు.., అతడి పై ఈ వారం డిడి 9 వార్త ప్రత్యేక కథనం...,

వివరాలలోకి వెళితే తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాకు చెందిన అంగోత్ నాగరాజు చదువుకునే రోజుల నుండి చురుకైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నాడు. క్రీడలతో పాటు పలు సామాజిక అంశాలలో ముందు ఉండడంతో అతనికి యూనిఫామ్ సర్వీస్ అంటే ఇష్టం. అందులో భాగంగానే విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉద్యోగం కోసం అర్హత పరీక్షలు రాశాడు. అందులో అర్హత సాధించగా తనకున్న మెరిట్ ప్రకారంగా 2010 లో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఉద్యోగం రావడం జరిగింది. మొదటి పోస్టింగు గోదావరిఖనిలో మూడు సంవత్సరాలు ఎంతో నిబద్ధతుతో పని చేశారు. అక్కడినుండి బదిలీపై హన్మకొండ రావడం అక్కడ 11 సంవత్సరాలు సుదీర్ఘకాలంగా పనిచేసే ప్రజలు అధికారుల మన్ననలు పొందారు. అక్కడినుండి ఖమ్మం బదిలీ కాగా 7 నెలలు ఖమ్మంలో పని చేస్తుండగా డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ప్రమోషన్ రావడం జరిగింది. పదోన్నతి రావడంతో అతడిని ములుగు జిల్లా ఫైర్ అధికారిగా నియమించారు.

హనుమకొండలో పనిచేసిన కాలంలో 2023లో వచ్చిన వరదలలో ఎంతో చురుకుగా తన సిబ్బందితో కలిసి పని చేశారు కాపాడడం సుమారు 600 మందిని తన సిబ్బందితో కలిసి బోట్లు లైఫ్ జాకెట్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

**నిత్య సాధకుడు**

ములుగు జిల్లా ఫైర్ అధికారి సైక్లింగ్లో నిత్యసాధకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన సైకిల్ లో ఎన్నో రికార్డులు అధిగమించి ఇటీవల కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 4026 కిలోమీటర్ల దూరం సైకిల్ పై ప్రయాణించాడు. బి ఆర్ ఎం (1000 లోపు కిలోమీటర్లు) రైడ్, ఎల్ ఆర్ ఎం (1000 కి పైగా) కిలోమీటర్లు ప్రయాణం చేసి రికార్డు సృష్టించారు. హైదరాబాదు నుండి సిద్దిపేట వరకు అప్ అండ్ డౌన్ 200 కిలోమీటర్లు, గుంటూరు నుంచి నకిరేకల్ వరకు అప్ అండ్ డౌన్ 400 కిలోమీటర్లు, హైదరాబాదు నుండి నాగార్జునసాగర్ అప్ అండ్ డౌన్ 300 కిలోమీటర్లు, గుంటూరు నుండి తుని అప్ అండ్ డౌన్ 600 కిలోమీటర్లు, హైదరాబాదు నుండి ఖమ్మం అప్ అండ్ డౌన్ 400 కిలోమీటర్లు, హైదరాబాదు నుండి చిరాకుపల్లి అప్ అండ్ డౌన్ 200 కిలోమీటర్లు, హైదరాబాదు నుండి లంబసింగి వరకు అప్ అండ్ డౌన్ 1200 కిలోమీటర్లు సైకిల్ పై ప్రయాణం చేశారు. అలాగే తమిళనాడు రాష్ట్రంలోని తిరుచి నుండి ధనుష్కో ధనుష్క నుండి తిరుచి వరకు 600 కిలోమీటర్లు ప్రయాణం చేశారు. ఇవేకాక 17 కిలోమీటర్లు 100 సార్లు 135 కిలోమీటర్లు 50 సార్లు సైక్లింగ్ చేయడం జరిగింది. వీటన్నింటి కంటే అతి పెద్ద రికార్డు సర్దార్ వల్లభాయ్ పటేల్ 156వ జన్మదిన పురస్కరించుకొని నాగరాజు భారత దేశంలో ని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 16 రోజుల వ్యవధిలో 4026 కిలోమీటర్లు సైకిల్ పై ప్రయాణం చేసి రికార్డ్ సృష్టించడం జరిగింది.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

ఆరోగ్యమే మహాభాగ్యం అని ములుగు జిల్లా ఫైర్ అధికారి నాగరాజు తెలిపారు. ఎల్లప్పుడూ ఫిట్ గా ఉండడం కొరకు తాను సైక్లింగ్ చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరు నిత్యము ఏదో ఒక వ్యాయామం నడక గాని సైక్లింగ్ గాని స్విమ్మింగ్ గాని జిమ్ కి వెళ్లడం కానీ చేస్తే వారు ఎల్లప్పుడూ ఆరోగ్యవంతంగా ఉంటారని ఆయన తెలిపారు.



